ఉండవలసిన భద్రం—ఆఖరు క్షణంలో నన్ను కేసు వొదులుకో మంటావా? ఎంత క్రూరం! ఎంత క్రూరం!

“ఆ మాట నీ నోటివెంట ఎట్లా రాగలిగింది భద్రం?” అని అడిగాను హత్యాశ్చర్యంగా.

“పోనివ్వండి, గురో! జీవ ముండాకొడుకు! ఓ పావలా డబ్బులిస్తాను, వొదిలెయ్యండని కాళ్లావేళ్లా పడుతున్నాడు!” అన్నాడు భద్రం.

“ఎంత నాసి డిటెక్టివైనా పావలా లంచం పుచ్చుకుని అంత పట్టి వొదిలెయ్యటం నువ్వు ఏ పుస్తకంలోన్నా చదివావా? ఏమిటి నువ్వనేది? ఈ మాటలనేది భద్రమేనా? నా అసిస్టెంటేనా?”

మళ్లీ భద్రం నా వంక ఆ చూపు చూశాడు. నాకా చూపంటే భలే హాసహ్యం!

“ఏంటి గురోజీ? మనం సంపాయించేది పెట్టేది లేనే లేదు. కాఫీకన్నా ఉంటుంది, పావలా తీసుకుని పోదాం పదండి!” అన్నాడు వాడు హాయిగా సిగ్గూ లేకుండా.

“ఛీ! అలా మాట్లాడావంటే నిన్ను కూడా అనుమానితుల్లో చేర్చి పారేస్తాను. ఆ డబ్బిలాతే” అంటూ వాడి జేబులో చెయ్యిపెట్టి పావు తీసుకుని శవంవేపు వెళ్ళాను. నేను శవానికి ఒక అడుగు దూరంలో ఉండగా మాసినగడ్డంవాడు “రోశా!” అని ఒక్క కేక పెట్టాడు.

ఆ క్షణంలో జరిగింది అసలు మిస్టరీ!

శవం కాస్తా నా కళ్లెదుటే, నేను చూస్తుండగానే లేచి, కప్పిన గుడ్డ తోసిపారేసి పరుగెత్తనారంభించింది! మిస్టరీలో ఇంకోమిస్టరీ ఏమంటే ఆపరిగెత్తిపోయినశవం ఆడశవం కానేకాదు; మగశవం!

